**ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (TRF) గురించి యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ప్రకటన (జూలై 18, 2025)**

జూలై 18, 2025

ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (TRF) ను విదేశీ ఉగ్రవాద సంస్థ (FTO), ప్రత్యేకంగా నియమితమైన ఉగ్రవాద సంస్థ (SDGT) గా పేర్కొంటూ యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ తీసుకున్న నిర్ణయాన్ని భారతదేశ ప్రభుత్వం స్వాగతిస్తుంది. ఈ విషయంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ మార్కో రూబియో నాయకత్వాన్ని మేము అభినందిస్తున్నాము.

2. పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తయ్యిబా (LeT) యొక్క ముసుగు సంస్థ అయిన TRF 22 ఏప్రిల్ 2025 నాడు జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గాంలో పౌరులపై జరిపిన అమానుష దాడితో సహా అనేక ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలలో ప్రమేయం కలిగి ఉంది, పహల్‌గాం దాడికి ఆ సంస్థకు రెండుసార్లు బాధ్యత వహించింది.

3. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడటానికి మరియు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను తొలగించడంలో ప్రపంచ సహకారం ఆవశ్యకత గురించి భారతదేశం నిరంతరం ఉద్ఘాటిస్తుంది. TRF ను ఉగ్రవాద సంస్థగా గుర్తించడం అనే చర్య సకాలంలో తీసుకోబడిన ముఖ్యమైన నిర్ణయం, ఇది భారతదేశం మరియు అమెరికా మధ్య ఉగ్రవాద నిరోధంపై లోతైన సహకారాన్ని ప్రతిబింబిస్తుంది.

4. భారతదేశం ఉగ్రవాదం పట్ల జీరో టాలరెన్స్ విధానానికి కట్టుబడి ఉంది మరియు ఉగ్రవాద సంస్థలు మరియు వాటి ముసుగు సంస్థలు జవాబుదారీ వహించేలా నిర్ధారించడానికి దాని అంతర్జాతీయ భాగస్వాములతో సన్నిహితంగా పనిచేస్తుంది.

**న్యూ ఢిల్లీ**

**జూలై 18, 2025**